




THE HONEST TELUGU DAILY

బుధవారం 25-02-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :117 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల



# సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

**ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే




దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, కొత్త ఏఐ టూల్స్ మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,450 దిగువకు చేరాయి. మదుపర్ల సంపద రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 83,052.54 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,294.66) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,934.73 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1068.74 పాయింట్ల నష్టంతో 82,225.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 288.35 పాయింట్ల నష్టంతో 25,424.65 స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.95గా ఉంది.

2లో

# పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

హైదరాబాద్: మావోయిస్టు కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ మంగళవారం తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి కూడా లొంగిపోయారు. ఈ మేరకు డీజీపీ శివధర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలను ప్రకటించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. "గత రెండేళ్లలో నలుగురు సీసీఎంలు, 16మంది ఎస్ఈఎంలు, 26మంది డివిజన్ కమిటీ సభ్యులు, సెక్రటరీలు.. 85 మంది ఏసీఎస్‌లు, 60 మంది పార్టీ సభ్యులు సహా మొత్తం 591 మంది జన జీవన స్రవంతిలోకి వచ్చారు. తెలంగాణలో పుట్టి, పెరిగిన 11 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారు.



2లో

# 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

**బస్ టిక్కెట్ పొందే సౌకర్యం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ ,

2లో

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

- ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
- తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'
- 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు




తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్టీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, ▶2

# లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కుట్ర

- శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రహం
- నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్.డి.డి.బి. నివేదికలో వెల్లడి
- అసలు నెయ్యే వాడకుండా రసాయనాలతో ప్రసాదం తయారీ చేసినట్లు సిట్ నిర్ధారణ
- గత పాలకులు, టీటీడీ పాలక మండలి నిర్వాకం వల్లే ఈ ఘోర అపచారం
- హిందూ ధర్మంపై దాడి జరిగితే అందరూ ముక్తకంఠంతో ఖండించాలి
- నిబంధనలు సవరించి అనర్హ సంస్థలకు నెయ్యి కాంట్రాక్టులు కట్టబెట్టారు
- అయోధ్యకు పంపిన లడ్డూల్లోనూ కల్తీ నెయ్యి వాడకం అత్యంత దారుణం

2లో





# రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు

2లో

# ఏపీలో పలువురు డిప్యూటీ కలెక్టర్ల బదిలీ



అమరావతి: ఏపీలో పలువురు డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. మరి కొందరికి డిప్యూటీ కలెక్టర్లుగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్‌పై పోస్టింగ్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయన్నారు.

# రామ్మోహన్‌తో కిషన్‌రెడ్డి భేటీ.. విమానాశ్రయాల నిర్మాణంపై చర్చ



2లో

# అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులు.. మంత్రులు, డిప్యూటీ సీఎంతో ఫొటోలు



అమృతలూరు: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలు వీక్షించేలా విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే 30 మంది 9వ తరగతి విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు కె. నిరీక్షణరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశాలను వీక్షించారు. అసెంబ్లీ జరుగుతున్న తీరును విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఫొటోలు దిగారు.

# సంపాదకీయం

## రాహుల్‌కు ఎందుకీ కంటగింపు?

సమర్థ నాయకత్వం, సరైన మార్గదర్శనంతో భారత్ గత పన్నెండేళ్లుగా.. వికసిత భారతదేశ నిర్మాణం కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది. ప్రజల భాగస్వామ్యంతో వాటిని సాధించే దిశగా అడుగులేస్తోంది. 'ఆత్మనిర్భర' నినాదంతో దేశీయంగా మన కాళ్లమీద మనం నిలబడే విధంగా చర్యలు తీసుకుంటూ.. విదేశాలతో బలమైన సంబంధాలను ఏర్పర్చుకుంటూ.. దేశ 'బంగారు భవిష్యత్తుకు భరోసా'ను సుస్థిరం చేసుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో.. పుష్కరకాలంగా ప్రపంచంలోని ముఖ్య దేశాలు, కీలక కూటములతో భారతదేశం వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, 27 దేశాల సమాహారమైన యూరోపియన్ యూనియన్, బ్రిటన్, ఒమన్, మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాలతో కుదుర్చుకున్న మొత్తం 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో (ఫ్టీూ) భారత్.. ఉత్పత్తి, సేవల, వ్యవసాయ రంగాలకు మన దేశంలో పెద్దఎత్తున కొత్త మార్కెట్లకు ద్వారాలు తెరుచుకున్నాయి. గ్లోబల్ సప్లయ్ చైన్స్ పునర్వ్యవస్థీకృతమవుతున్న ఈ సమయంలో ఫ్టీూల ద్వారా భారత్.. అంతర్జాతీయంగా అనేక దేశాలకు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామిగా నిలుస్తోంది. ఇలాంటి వ్యూహాత్మకమైన సమయంలో.. ప్రధాని మోదీ నాయకత్వంలో కుదిరిన భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం ఒక వాణిజ్య ఒప్పందంగా మాత్రమే కాకుండా.. 21వ శతాబ్దపు భారత్ అభివృద్ధి ప్రయాణంలో ఓ కీలక మైలురాయిగా నిలిచిపోనుంది. భారత్, అమెరికా ఒప్పందంపై సరైన అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ, దేశ ప్రయోజనాలను కాపాడే విషయంలో రాజీపడకుండా.. 140 కోట్ల భారతీయుల విశ్వాసాన్ని సంపాదించుకున్న ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను సహించలేక, చేస్తోన్న మంచి పనులను.. అబద్ధాలతో, అసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గుడ్డిగా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకుంది. భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని మూడు ప్రధాన కోణాల్లో అర్థం చేసుకోవాలి. మొదటిది.. సాంకేతికతను ఇచ్చిపుచ్చుకోవడం, రెండోది.. పెట్టుబడుల విస్తరణ, మూడోది.. గ్లోబల్ వ్యాల్యూ చెయిన్‌లో భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం, ఇవి ప్రధాన లక్ష్యాలుగా కార్యాచరణ ఏర్పాటు చేసుకున్నాం. ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్‌గా, సేవల కేంద్రంగా భారత్ ఎదిగింది. ఇప్పుడు.. ఉత్తమ సాంకేతికత తయారీ, డిజైన్‌లకు కేంద్రంగా మారేందుకు ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ, డిఫెన్స్, స్పేస్, సైబర్ సెక్యూరిటీ లాంటి అనేక రంగాల్లో మనం మరింత పురోగతి సాధించేందుకు వీలుపడనుంది. ఈ సాంకేతికత ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా.. అత్యాధునిక పరిజ్ఞానం భారతదేశానికి అందుబాటులోకి వస్తుంది. మన ఇంజనీర్లు, మన స్టార్టప్‌లకు ప్రపంచస్థాయి ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం లభిస్తుంది. దీని కారణంగా.. టెక్నాలజీ దిగుమతిదారుగా ఉన్న భారతదేశం.. ఇకపై గ్లోబల్ స్టాండర్డ్ టెక్నాలజీని ఎగుమతి చేయనుంది. దేశ రాజధాని నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఓ స్పష్టమైన, సానుకూలమైన ప్రభావాన్ని చూపించే భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందంపై విపక్షనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు.. రైతులు, ఎగుమతిదారుల్లో అనవసర అనుమానాలను కలిగించేందుకు చేసిన కుటిల ప్రయత్నమే. రోజురోజుకూ దేశ రాజకీయాల్లో అస్తిత్వాన్ని కోల్పోతున్న రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ.. నెగటివ్ రాజకీయాల ద్వారా ప్రజల్లో అశాంతిని, రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. పదేళ్ల యూపీఏ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజలు ఆగ్రహించి ఆ ప్రభుత్వాన్ని గద్దెదించితే.. ఈ పన్నెండేళ్లలో తమ కళ్లముందు జరుగుతున్న పురోగతికి అదే ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తుండటంతో రాహుల్ జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే.. అవకాశం చిక్కినపుడల్లా అబద్ధాలతో ప్రజలను ప్రభుత్వంపై రెచ్చగొట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం భారత్ రూ.4 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను వివిధ దేశాలకు ఎగుమతి చేస్తోంది. 38 అభివృద్ధి చెందిన దేశాల పరిధిలోని 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఫ్టీూం) ద్వారా.. ఈ ఎగుమతులు మరో పదిరెట్లకు పైగా పెరిగి.. రూ.45 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ మార్కెట్‌కు అవకాశాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అమెరికా దాదాపు రూ.10 లక్షలకోట్ల వస్త్రాలను దిగుమతి చేసుకుంటోంది. ఇందులో భారతదేశం నుంచే దాదాపు 10శాతం వస్త్రాలు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. ఈ కొత్త ఫ్టీూ తర్వాత మన ఎగుమతులు మరింత పెరగనున్నాయి. ఈ పరిస్థితులకు తగ్గట్లుగా.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 7 మెగా టెక్స్‌టైల్ పార్కులను అభివృద్ధి చేస్తోంది. ఇందులో ఒకటి తెలంగాణలోని వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పేరుతో డెవలప్ అవుతోంది. ఇలాంటి ప్రాజెక్టులు అమెరికా మార్కెట్‌తో అనుసంధానమైతే వేలాది యువతకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. దీనివల్ల తెలంగాణలోని చేనేత కార్మికులకు కూడా పెద్దమొత్తంలో లబ్ధి చేకూరనుంది. ఇది ఒక్క వస్త్ర పరిశ్రమ గురించిన ప్రస్తావన మాత్రమే. వివిధ పరిశ్రమలతో తెలంగాణకు మరింత ప్రయోజనం చేకూరడం ఖాయం. వస్త్ర పరిశ్రమ పెరిగితే.. పత్తి ఉత్పత్తికి కూడా డిమాండ్ పెరుగుతుంది. దీని ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది. ఇది ఒక చైన్ ప్రాసెస్. కానీ, రాహుల్‌గాంధీ మాత్రం దీనికి భిన్నమైన, అర్థంలేని వాదనతో దేశ వస్త్ర పరిశ్రమ ఎగుమతిదారులను, పత్తి డిమాండ్ తగ్గుతుందని రైతులను భయపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అనేక అంశాల్లో రాజీపడిన సంగతి మనందరికీ తెలుసు. 2013లో బాలి దీవిలో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (ఔటూ) మంత్రివర్గ సమావేశంలో ధాన్యం, పత్తిపై కనీస మద్దతు ధర (మీస్రా) వ్యవస్థను 2017 నాటికి రద్దు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించింది. అనంతరం నరేంద్రమోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే 'ఆహార భద్రత'ను దృష్టిలో ఉంచుకుని.. అభివృద్ధి చెందుతున్న దేశాల పబ్లిక్ స్టాక్‌హోల్డింగ్ కార్యక్రమాలను WTO సవాలు చేయకూడదని ఒప్పందం కుదిరింది.

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది. మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది. అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది. టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి, హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

## రామ్మోహన్‌తో కిషన్‌రెడ్డి భేటీ.. విమానాశ్రయాల నిర్మాణంపై చర్చ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి, వివిధ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లిలో విమానాశ్రయ ప్రాజెక్టులు, రాష్ట్రంలో ప్రతిపాదిత, పనులు జరుగుతున్న విమానాశ్రయ ప్రాజెక్టులపై చర్చించారు. ప్రాజెక్టుల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై మంత్రులు సమీక్షించారు. పరిపాలన, సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వరంగల్ విమానాశ్రయం కోసం 9,533 ఎకరాలు అందుబాటులోకి వచ్చిందని అధికారులు వివరించారు. 2,500 మీటర్ల రన్‌వే నిర్మించనున్నట్లు తెలిపారు. డిజైన్, స్కోప్ ఆఫ్ వర్క్, డీపీఆర్ ఖరారు ప్రక్రియ తుదిదశలో ఉందని అధికారులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. జూన్‌లో శంకుస్థాపనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి భూసేకరణ ఇంకా ప్రారంభం కాలేదని, రన్‌వేకు రక్షణశాఖ భూములు వినియోగించనున్నామని తెలిపారు. విమానయాన, రక్షణ శాఖలు విధివిధానాలు ఖరారు చేస్తాయన్నారు. పెద్దపల్లిలో విమానాశ్రయం నిర్మాణానికి 980 ఎకరాలు గుర్తించామని, దీనికి సంబంధించి ఫీజిబిలిటీ స్టడీ జరుగుతోందని ఏఏఐ చైర్మన్ వివరించారు.

## లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కుట్ర

మొదటి పేజీ తరువాయి

భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటం అత్యంత తీవ్రమైన నేరమని, ఈ పాపానికి ఒడిగట్టిన దోషులను కూటమి ప్రభుత్వం కచ్చితంగా శిక్షిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో లడ్డూ కల్తీ వ్యవహారంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు గత పాలకులు ప్రణాళికాబద్ధంగా కుట్ర చేశారని విమర్శించారు. నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని తేలితే, సిట్ విచారణలో అసలు నెయ్యే లేదని, పామాయిల్, ఇతర రసాయనాలతో దానిని తయారు చేశారని తేలిందన్నారు. అరాచకాల్లోనూ నూతన ఆవిష్కరణలు చేయడం ఒక్క గత పాలకులకే సాధ్యమైందని ఎద్దేవా చేశారు.

గత టీటీడీ పాలక మండలి చేసిన తప్పులకు వారే జవాబుదారీ అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. నిబంధనలను తమకు నచ్చిన విధంగా సవరించి అర్హత లేని సంస్థలకు కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. నెయ్యి సరఫరా సంస్థ వార్షిక టర్నోవర్ ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, డెయిరీ రంగంలో అనుభవం, వెన్న తయారీ సామర్థ్యం వంటి కీలక నిబంధనలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. దీనివల్ల 2020-2023 మధ్య కాలంలో సుమారు 20.10 కోట్ల లడ్డూలను నకిలీ నెయ్యితో తయారు చేసి భక్తులకు విక్రయించారని టీటీడీ రికార్డులు చెబుతున్నాయన్నారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూల్లోనూ కల్తీ నెయ్యి వాడటం సిగ్గుచేటన్నారు.

హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు భాష, కులం, ప్రాంతాలకు అతీతంగా స్పందించకపోతే ఈ అరాచకాలు ఆగవని ఆయన హెచ్చరించారు. ఇతర మతాల విషయంలో ఇలాంటివి జరిగితే దేశం గగ్గోలు పెట్టేదని, హిందువుల విషయంలో మాత్రం చులకన భావం ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో 11 కోట్ల మంది భక్తులకు రసాయనాలతో కూడిన ప్రసాదాన్ని పంపిణీ చేసి, మళ్లీ తప్పు చేయలేదని వాదించడం దారుణమన్నారు. భగవంతుడి సొత్తును దోచుకునే వారి తరాలు నాశనం అవుతాయని, చేసిన తప్పుకు బాధ్యులైన వారు పశ్చాత్తాపపడాల్సిందేనని స్పష్టం చేశారు.

శ్రీకృష్ణదేవరాయల అముక్తమాల్యదలోని పద్యాన్ని ఉటంకిస్తూ.. దేవాలయాల్లో ధనాశ గలవారిని నియమిస్తే రాజ్యం నాశనమవుతుందని పవన్ కళ్యాణ్ వివరించారు. గత ప్రభుత్వ హయాంలో 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి వాడారని సిట్ చార్జ్ షీట్ లో పేర్కొందని, 36 మందిని నిందితులుగా తేల్చిందని చెప్పారు. భగవంతుడి సేవలో నిస్వార్థపరులు ఉండాలి తప్ప, దోచుకునే వారు కాదన్నారు. ఈ మహా అపచారానికి పాల్పడిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడి తీరుతుందని, భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని సభ సాక్షిగా హామీ ఇచ్చారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

మొదటి పేజీ తరువాయి

వాళ్లలో కొంతమంది మాతో చర్చలు జరుపుతున్నారు. త్వరలోనే వారు కూడా బయటకు వస్తారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఎంతో మంది మావోయిస్టులు అజ్ఞాతాన్ని వీడి జన జీవన స్రవంతిలోకి వస్తున్నారు. అలా వచ్చిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు, పునరావాస ప్రయోజనాలు వెంటనే అందిస్తాం"

"మావోయిస్టుల లొంగుబాటులో కీలకంగా వ్యవహరించిన స్పెషల్ ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి, ఆమె టీమ్‌నకు నా అభినందనలు. ఐడీజీ ఇంటెలిజెన్స్ విజయ్‌కుమార్‌ను కూడా అభినందిస్తున్నా" అని తెలిపారు. ఈ సందర్భంగా దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిల స్వస్థలం, విద్యాభ్యాసం, మావోయిస్టులుగా వారి ప్రయాణాన్ని డీజీపీ వివరించారు. జన జీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టుల హక్కుల కాపాడేందుకు ప్రయత్నిస్తామని అవసరమైతే వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డు వేస్తామని డీజీపీ పునరుద్ఘాటించారు.

లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్రయోజనాలివే!

తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం...

తిపిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ: సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ) పొలిట్‌బ్యూరో సభ్యుడు (ాదీవీ)పై రూ. 25,00,000/- (ఇరవై ఐదు లక్షలు) నగదు బహుమతి.

మల్ల రాజి రెడ్డి ఎలియాస్ సంగ్రామ్: సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ)పై రూ.25,00,000/- (ఇరవై ఐదు లక్షలు) నగదు బహుమతి.

బడే చొక్కా రావు ఎలియాస్ దామోదర్: స్టేట్ కమిటీ సభ్యుడు (ాజవీ)పై రూ.20,00,000/- (ఇరవై లక్షలు) నగదు బహుమతి.

నూనె నర్సింహా రెడ్డి ఎలియాస్ గంగన్న: స్టేట్ కమిటీ సభ్యుడు (ాజవీ)పై రూ.20,00,000/- (ఇరవై లక్షలు) నగదు బహుమతి.

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90,00,000/-(తొంభై లక్షలు) నగదు బహుమతిని డిమాండ్ డ్రాఫ్టు/చెక్కుల రూపంలో చెల్లించనున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తారు.

## భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే

మొదటి పేజీ తరువాయి



సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5173 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ప్రధాన కారణాలు ఇవే..

ప్రముఖ ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్ క్లాడ్ కోడ్ అనే కొత్త టూల్‌ను విడుదల చేసింది. దీనిద్వారా పాతకాలపు ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అయిన జూదీూ కోడ్‌ను చాలా వేగంగా, తక్కువ ఖర్చుతో ఆధునీకరించవచ్చని ఆ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులు, ప్రభుత్వాలు, ఇన్సూరెన్స్ సంస్థలు వాడే ఐబీఎం మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్లలో అత్యధికంగా ఈ లాంగ్వేజ్‌నే ఉపయోగిస్తారు. ఈ సిస్టమ్స్‌ను అప్‌డేట్ చేయడం ఐబీఎంకు ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ఆంత్రోపిక్ ప్రకటన వల్ల ఐబీఎం వ్యాపారంపై ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. దీంతో ఒక్కరోజే ఆ కంపెనీ షేర్లు 13 శాతానికి పైగా కుంగాయి. 26 ఏళ్లలో ఎన్నడూ లేని స్థాయిలో ఐబీఎం నష్టాన్ని చవిచూసింది.

ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు భారతీయ ఐటీ కంపెనీలపైనా ప్రభావం పడింది. ఐటీ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి.

సుంకాల విషయంలో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అలుసుగా తీసుకుని ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి టారిఫ్ భయాలు నెలకొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ భయాలు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

# సంఘక్షేమాభివృద్ధి క్రైస్తవ సమాజ బలోపేతమే లక్ష్యం

**- క్రైస్తవ సంఘాల క్షేమం కోసం ఎఐసిసి పర్యటనలు వేగవంతం**
**- రన్ ఫర్ జీసస్ తో సంఘ ఐక్యతకు నాంది**
**- మండలాల వారీగా సమీక్షలు...**
**- యూనియన్ బలోపేతంపై దృష్టి**
**- ఈస్టర్ ముందు మహా కార్యక్రమాలకు ఎఐసిసి సిద్ధం**



క్రైస్తవ సంఘాల క్షేమాభివృద్ధి, సమాజ బలోపేతమే లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఎఐసిసి) కట్టుబడి పనిచేస్తుందని నియోజకవర్గ అధ్యక్షులు రెవరెండ్ పగడం దాస్ తెలిపారు. ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, తల్లాడ మండలాల్లో కమిటీ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులను కలుసుకుని సంఘ క్షేమాభివృద్ధి, క్రైస్తవ సమాజ సమస్యలు, యూనియన్ బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు. మండలాల్లో సేవకుల సహవాస సదస్సులు నిర్వహించడం, స్థానిక సమస్యలను సమీక్షించడం జరిగినట్లు తెలిపారు. రానున్న ఈస్టర్ పండుగకు ముందు రోజు రన్ ఫర్ జీసస్ యేసు కొరకు పరిగెత్తుట అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సంకల్పంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కల్లూరు టీజిఎం ప్రేయర్ టవర్‌లో రాష్ట్ర అధ్యక్షుల సూచనల మేరకు త్వరలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి నతానియల్, కన్వీనర్ మన్నేపల్లి కెనడి రాజు ఐదు మండలాలు కలయ తిరిగారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అధ్యక్షుడు తేళ్ల ఎబినేజర్, పెనుబల్లి అధ్యక్షుడు కోట దేవదానం, వేంసూరు అధ్యక్షుడు మోదుగు ఓనేసిమ్, సత్తుపల్లి అధ్యక్షుడు ఖమ్మంపాటి రవి, తల్లాడ అధ్యక్షుడు గుర్రాల కరుణాకర్, పైలా దానియల్, మంచాల యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం.



రైతు వేదిక కల్లూరు నందు మండల వ్యవసాయ అధికారి కల్లూరు అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి సేద్యం వలన నేల కాలుష్యం, వాతావరణం కాలుష్యం తగ్గి పంట నాణ్యత మరియు సూక్ష్మజీవుల లభ్యత పెరుగుతుందని తెలియజేశారు . వైరా కెవికె శాస్త్రవేత్త ఫణిశ్రీ సేంద్రియ వ్యవసాయానికి అవసరమైనటువంటి వర్మి కాంపోస్ట్, గోమూత్రం,ఘన జీవామృతం,ద్రవ జివామృతం, పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం దశపర్ణిక, నీమాస్త్రం ఆధారిత శీఘ్రకారకాలు తయారీ మరియు వాడకం గూర్చి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ కల్లూరు నీరజా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని సేంద్రియ సాగు ఆవశ్యకతను వివరించి రైతులకు మట్టి నమూనా పత్రాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బత్తలపల్లి ,సి ఆర్ పి లు రైతులు పాల్గొనడం జరిగింది.

# మోడల్ స్కూల్ టేకులపల్లి లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

టేకులపల్లి మోడల్ స్కూల్ లో 6వ తరగతి మరియు ఏడు నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్ల ను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఈనెల 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది పెనుబల్లి మరియు జిల్లాలోని వివిధ మండలంలోని ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరు కార్పోరేట్ స్థాయిలో విద్య మోడల్స్ స్కూళ్లలో అందుతుంది ప్రతి ఏడాది మంచి ఫలితాలు వస్తున్నాయి ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరనీ టేకులపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ టీ బి రూపస్ గారు తెలియజేశారు మోడల్ స్కూల్ టేకులపల్లి ప్రత్యేకతలు విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య అధునాతనమైన ల్యాబ్లు ఫిజిక్స్ కెమిస్ట్రీ బోటనీ జువాలజీ అన్ని రకాల పుస్తకాలతో కూడిన విశాలమైన గ్రంథాలయం విశాలమైన ఆట స్థలం ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత పాఠ్య పుస్తకాల మరియు నోటు పుస్తకాల పంపిణీ విద్యార్థులందరికీ ఉచిత యూనిఫార్మ్ ఉచిత మధ్యాహ్న భోజనం పోటీ పరీక్షలకు ఉచిత విద్య బోధన ఇవ్వబడును ప్రతి సంవత్సరం నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అవుతున్న మా విద్యార్థులు బిసి ఎస్సి ఎస్టి విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదు ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్ సౌకర్యం కలదు డిజిటల్ క్లాసెస్ ద్వారా విద్యా బోధన ఇంటర్నెట్ సౌకర్యం బ్యూటీ, వెల్నెస్ మరియు హెల్త్ కేర్ ఒకేషనల్ ప్రత్యేక కోర్సులు బాలికలకు ప్రత్యేక కరాటే తరగతులు యోగ మరియు మ్యూజిక్ తరగతులు ఆన్లైన్లో దరఖాస్తు చేయు విధానం జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 తేదీ వరకు విద్యార్థులు ఆన్లైన్లో

http://tgms.telangana.gov.in

వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

**హాల్ టికెట్లు ఏప్రిల్ 9వ తేదీ లోపు డౌన్లోడ్ చేసుకోవాలి**

ఏప్రిల్ 19 ప్రవేశ పరీక్ష ఆరవ తరగతికి ఉదయం 10 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 7 నుండి 10 తరగతులకు రెండు నుండి నాలుగు గంటల వరకు




నిర్వహించడం జరుగుతుంది మే నెలలో విద్యార్థుల మెరిట్ జాబితా ప్రచురణ ,సర్టిఫికెట్ పరిశీలన ఉంటుంది ఇట్లు ప్రిన్సిపల్ టేకులపల్లి

# గంగాదేవిపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



గ్రామాభివృద్ధి దిశగా గంగాదేవిపల్లిలో రెండు కీలక పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బోర్వెల్‌ను ప్రారంభించగా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన కాంపౌండ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. బోర్వెల్ ప్రారంభంతో గ్రామ పంచాయతీ అవసరాలకు తగిన నీటి వనరు అందుబాటులోకి వచ్చిందని సర్పంచ్ తెలిపారు. కార్యాలయ నిర్వహణకు ఈ సదుపాయం ఉపయోగపడటమే కాకుండా, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు దోహదం చేస్తుందన్నారు. గ్రామంలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు పాలకవర్గం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇక ఉపాధి హామీ పథకం కింద ప్రారంభించిన కాంపౌండ్ నిర్మాణంతో ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పనుల ద్వారా గ్రామస్తులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు గ్రామ మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని వివరించారు. కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ కూసం స్వరూప-రమేష్, ఉపసర్పంచ్ మెడిద ప్రశాంత్, గ్రామ కార్యదర్శి రమ్య కుమారి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోలార్ ప్యానెల్పై ఆత్మకూరు ప్రజలకు అవగాహన సదస్సు

**- టీజీఎస్పీడీసీఎల్ సిఎండి శ్రీ కె వరుణ్ రెడ్డి**

మంగళవారం ఆత్మకూరు గ్రామంలో గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ అవగాహన సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఎస్పీడీసీఎల్ సిఎండి శ్రీ కె వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామం హనుమకొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం జరిగిందనీ, దీనిలో భాగంగా 761 గృహ సముదాయాలకు 2కిలో వాట్ చొప్పున, మరియు 468 వ్యవసాయ కనెక్షన్లకి 7.5 కిలో వాట్ చొప్పున, టీజీ రెడ్కో వారి సహకారం తో సుమారు 48 కోట్ల రూపాయలతో 100% సబ్సిడీతో పూర్తి ఉచితంగా సోలార్ ప్యానెల్ లు అందించడం జరుగుతుందని తెలియజేశారు. దీనికి గ్రామ ప్రజలందరి సహకారం అవసరమని తెలియజేస్తూ కొన్నిచోట్ల నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు మరియు విద్యుత్ లైన్ల ఏర్పాటు కూడా జరుగుతుందని దానికి కూడా గ్రామ ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఈ సోలార్ ప్యానెల్ ల వల్ల పర్యావరణ ఎటువంటి హాని జరగకుండా విద్యుత్ ఉత్పత్తి జరగడంతో పాటు, మీరు ఉత్పత్తి చేసిన కరెంట్ కి కూడా డబ్బులు చెల్లించడం



జరుగుతుందని ఈ యొక్క సదా అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, హనుమకొండ సూపరెండెంట్ ఇంజనీర్ మధుసూదన్, సిఎండి ఆఫీసు డీఈ టెక్నికల్ భాస్కరాచారి, హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్, పరకాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దేవేందర్ మరియు ఆత్మకూరు ఏఈ టి.వెంకటేశ్వర్లు.. దామెర,పరకాల ఏఈలు రమేష్, రాజు సబ్ ఇంజనీర్లు చొక్కారావు, రాహుల్,విద్యుత్ సిబ్బంది దామోదర్,రవి రాజేందర్, సంపత్, వరుణ్, రాజు, కిరణ్ మరియు గ్రామ ఉపసర్పంచ్ భాషబోయిన పైడి, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు

**- బాధ్యతగాడ్రైవింగ్ చేయాలి సింగరేణి జిఎం సిఐ ముత్తులింగం**

తమ సంస్థ నుండి బొగ్గు రవాణా చేస్తున్న లారీ డ్రైవర్లు సామాజిక స్పృహతో బాధ్యతాయుతంగా రవాణా చేయాలని సింగరేణి జిఎం శ్రీనివాసరావు లారీ డ్రైవర్లకు సూచించారు పెనుబల్లిలోని బొగ్గు టిప్పర్ల యాజమాన్యం ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు సింగరేణి జిఎం శ్రీనివాసరావు సత్తుపల్లి రూరల్ సిఐ సిఐ ముత్తులింగం మాట్లాడుతూ బొగ్గు లారీని బొగ్గు టిప్పర్ రవాణా చేసే సమయంలో డ్రైవర్లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సెల్ఫోన్ వాడకం పూర్తిగా నిలుపుదల చేయాలన్నారు రోడ్డు ప్రమాదం సంభవిస్తే ప్రమాదానికి గురైన వ్యక్తి మరణిస్తే కుటుంబంతోపాటు సంబంధిత వాహనం నడుపుతున్న డ్రైవర్ కూడా చట్టపరంగా శిక్ష అనుభవించక తప్పదని అన్నారు లంకపల్లి లంక సాగర్ క్రాస్ రోడ్ పెనుబల్లి బైపాస్ లింక్ రోడ్డు సమీపంలో ఎక్కువగా ప్రజలు రోడ్డు దాటుతుంటారని అది గమనించి డ్రైవర్లు వాహన వేగం తగ్గించి ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు లారీ ఓనర్స్ విజయ్ కుమార్ విశ్రాంత ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు కోటేశ్వరరావు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**- ఆదివాసీ నాయకురాలి పై అక్రమ కేసును ఉపేక్షించం ఉద్యమిస్తాం..మర్సకోలసరస్వతీ**




ఆసిఫాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మీ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ప్రెస్ మీట్ లో దీ=ా పార్టీ జిల్లా నాయకులు శ్రీమతి మర్సకోల సరస్వతీ మాట్లాడుతూ స్పష్టమైన ప్రజల తీర్పు ఉన్న క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు జరగకుండా అధికార పార్టీ మంత్రి దీ=ా నాయకులు బాల్క.సుమన్,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మీ పై తప్పుడు కేసులు పెట్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయుటకు ప్రయత్నించిన వారిని నిలువరించి కౌన్సిలర్ అభ్యర్థులను కార్యాలయానికి తీసుకెళ్తున్న శ్రీమతి కోవ లక్ష్మీ గారిపై రామకృష్ణపూర్ పోలీసులు అక్రమంగా కేసు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నాం,మా ఆదివాసీ బిడ్డపై పెట్టిన కేసును ఎత్తివేయకుంటే ప్రభుత్వం పై ఉద్యమిస్తామని హెచ్చరించారు క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో మరియు మిత్రపక్షానికి 14 స్థానాలతో ప్రజలు ఇచ్చిన తీర్పును రేవంత్ రెడ్డి ప్రభుత్వం శిరసావహించి ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్,వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్లు చిలువేరు.వెంకన్న, కుర్సంగే.బాలకృష్ణ,సాయి శ్రావణ్, సాలం, పార్టీ మండల అధ్యక్షులు జబరి.రవీందర్,టౌన్ అధ్యక్షులు హైమద్, గుండి ఉప సర్పంచ్ సంతోష్, అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు హెచ్.సందీప్,మాజీ సర్పంచ్ బండే.తుకారాం, బానోత్. బలరామ్ నాయక్, బూసి.భీమేష్,మాజీ ఎంపీటీసీలు హెచ్.ప్రవీణ్, సత్రవేణి.మల్లేష్,దీ=ా నాయకులు నారా ఆశన్న,రవీందర్,పొన్నాల. నారాయణ,నిసార్, సమాద్, అన్సర్, జబరి. రాజు తదితరులు పాల్గొన్నారు

# పసికందు హత్యకు నిరసనగా రజక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**- నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**

**ఈకాలం,ఆదిలాబాద్:**
నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కులస్తులైన శ్రీ గణేష్ కుటుంబంపై జరిగిన పాశవిక దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత హేయమైన చర్య అని ఆదిలాబాద్ రజక సంఘం పట్టణ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ అమానుష ఘటనకు నిరసనగా, చిన్నారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం సాయంత్రం ఆర్.ఎస్. గార్డెన్ నుండి చిట్యాల ఐలమ్మ విగ్రహం వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అశ్రు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త సట్ల శంకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18న జరిగిన ఈ దాడిలో స్థానిక సర్పంచ్ తుకారం రెడ్డి అనుచరులు శ్రీకాంత్ రెడ్డి, మధు రెడ్డి, ఉపేందర్ రెడ్డిలు అత్యంత క్రూరంగా ప్రవర్తించి, ఆవేశంతో పసికందును కాళ్ళతో తొక్కించి హత్య చేయడం సమాజం తలదించుకునే విషయమన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించామని తెలిపారు. నిందితులను వెంటనే విచారించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ యూనిటీ అసోసియేషన్, తెలంగాణ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఆదిలాబాద్ రజక సంఘం పట్టణ శాఖ అధ్యక్ష,కార్యదర్శులు బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ప్రతినిధులు స్పష్టం చేశారు. చిన్నారి కుటుంబానికి తక్షణమే భారీ ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని.. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితులకు ఉరి శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు.

# బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈవో) అర్చకులు మంత్రిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆధ్యాత్మిక ప్రాధాన్యం, వైదిక కార్యక్రమాల నిర్వహణ, రథోత్సవం, కల్యాణోత్సవం తదితర వివరాలను మంత్రికి వివరించారు. ఉత్సవాల నిర్వహణపై మంత్రి వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కొండా సురేఖ సూచించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన మంత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాలని ఆకాంక్షిస్తూ, దేవస్థానం అభివృద్ధి, భక్తుల సౌకర్యాల పెంపుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఈకాలం
THE HONEST TELUGU DAILY
25-02-2026

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని సౌకర్యాలతో సరి అయిన విద్య సర్పంచ్ భూపెల్లి రాజయ్య హెచ్ఎం రవీందర్



ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో సరి అయిన విద్యను ప్రభుత్వం అందిస్తుందని జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ భూపెల్లి రాజయ్య , ఎం పి పి ఎస్ హెచ్ఎం రవీందర్ లు తెలిపారు మంగళవారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, బెల్టులు షూస్ అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య హెచ్ఎం రవీందర్లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సరియైన విద్య బోధనతోపాటు అన్ని సౌకర్యాలతో పిల్లలకి ఆట వస్తువులు సహా ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తూ ప్రైమరీ స్కూల్లో ప్రైవేటు పాఠశాలల్లో మాదిరిగా అంతకంటే ఎక్కువగా ఆట వస్తువులు సకల సౌకర్యాలు కల్పిస్తూ సరి అయిన విద్య బోధనను మన ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బంద్ర మౌనిక ఉప సర్పంచ్ గంగయ్య ఉపాధ్యాయులు రాజేశ్వరి కల్పన పోడేటి సంధ్య ఆయా మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ రాచన్న స్వామిని దర్శించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం బడంపేట గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత రాచన్న స్వామి,శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవములలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరపడం జరిగింది,ఈ సందర్భంగా ఆలయ ఇఓ,ఆలయ సిబ్బంది వై.నరోత్తం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువా,పులమాతో సత్కరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్,శివకుమార్,చెంగల్ జైపాల్,ఆలయ మాజీ చెర్మెన్ శివరాజ్ స్వామి,శివమూర్తి స్వామీ,మఠం సిద్దయ్య స్వామి,ప్రతాప్ రెడ్డి,ఆర్. వీరన్న,సుధాకర్,విజయ్ కుమార్,ఆలయ ఇఓ శివ రుద్రప్ప,జి.బుజంగం,రాంచంద్రప్ప,మితున్ రాథోడ్, తదితరులు పాలుగోన్నారు.

## గంగదేవిపల్లిలో 117 మంది సర్పంచులకు శిక్షణ




గీసుగొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో వర్ధన్నపేట, నల్లబెల్లి, పర్వతగిరి, నెక్కొండ మండలాలకు చెందిన 117 మంది సర్పంచులు పాల్గొన్న శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, పరిపాలనలో పారదర్శకత, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణ, గ్రామసభల నిర్వహణ, సామాజిక తనిఖీలు వంటి అంశాలపై సర్పంచులకు వివరణాత్మకంగా మార్గదర్శకత్వం అందించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల విశ్వాసం నిలబెట్టే విధంగా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రాంరెడ్డి, డిపివో కటకం కల్పన, డిప్యూటి కుంట రాజీవ్ కుమార్, గీసుగొండ తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్, ఎంపీడీఓ లెక్కల అరుంధతి, ఎంపీఓలు పాక శ్రీనివాస్, అంబటి సునీల్ కుమార్ రాజు, కుచన ప్రకాష్, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, ఆర్ఐ సాంబయ్య, పంచాయితీ కార్యదర్శి రమ్య కుమారి, జిపివో రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని అధికారులు సర్పంచులకు సూచించారు.

## 547 కోట్లు సైబర్ నేరాల దోపిడీ కేసులో అత్యంత కీలక నిందితుడైన ఉడతనేని వికాస్ చౌదరి అరెస్ట్...



547 కోట్ల సైబర్ నేరాల దోపిడీ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన కీలక నిందితుడు ఉడతనేని వికాస్ చౌదరి తో పాటు మరో 13 మందిని సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. క్షేత్రస్థాయిలో కేసు విచారణ కొనసాగుతుందని మంగళవారం సత్తుపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో చెప్పారు.

# పాలకుర్తిలో చిట్యాల రామచంద్రం వర్ధంతి సభ

**- ఐలమ్మ కుటుంబానికి హామీలు నెరవేర్చాలని డిమాండ్**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ కామ్రేడ్ చిట్యాల రామచంద్రం ప్రథమ వర్ధంతి సభ పాలకుర్తి పట్టణంలోని శివం గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ, ఐలమ్మ కుటుంబానికి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన ఐలమ్మ జయంతి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐలమ్మ కుటుంబ సభ్యురాలికి మహిళా కమిషన్ సభ్యురాలిగా నియామకం ఇస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఆ హామీ ఇప్పటికీ అమలుకాలేదని విమర్శించారు. “హామీలు కేవలం పత్రిక ప్రకటనలకే పరిమితం కాకూడదు. వెంటనే అమలు చేయాలి. లేనిపక్షంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి గడ్డమీద ఐలమ్మ కుటుంబాన్ని ఎమ్మెల్యేగా



గెలిపించేందుకు ఉద్యమిస్తాం,” అని గాడ్గే హెచ్చరించారు. చిట్యాల రామచంద్రం జీవితాంతం పాలకుర్తి మండల అభివృద్ధి కోసం కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. సభలో బ్యాండ్ వాయిద్యాల కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి రాజుల నాగరాజు, రజక చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గంపల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాడరాజు యాకన్న, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి పొలాస సోమన్న, సింగారపు ఉప్పలయ్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే సిపిఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాన్యపు భుజేందర్, గుమ్మడి రాజు బిక్షపతి, గాదెపాక యాకయ్య, శనిగరపు రాజు తదితరులు హాజరయ్యారు. వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని సజీవంగా ఉంచాలని సభలో నాయకులు పిలుపునిచ్చారు.

# కక్ష్య పూరితప్రభుత్వం!

**- గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్లేందుకు..!?**
**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**ఈకాలం, ఆదిలాబాద్**

రాజ్యాంగం ప్రకారం ప్రజల తీర్పుతో మున్సిపల్ స్థానాలను కైవసం చేసుకునే బీఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం ఆదిలాబాద్ పర్యటనలో బాగంగా జిల్లా జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను మాజీ మంత్రులు, ఎమ్మెల్యే లతో కలిసి ములాఖత్ అయ్యారు. అనంతరం కేటీఆర్ మీడియా తో మాట్లాడారు... రైతులకు ఇచ్చే రైతు భరోసా కోసం డబ్బులు లేవు కానీ, గాంధీ కుటుంబానికి 1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటన్నారు. సీఎం ఇలా మాట్లాడుతున్నా కేంద్రంలోని బీజేపీ, ఈడీ వంటి సంస్థలు ఎం చేస్తున్నాయని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని అరాచకాలు చేసినా కాంగ్రెస్ పార్టీకి, బీజేపీ పార్టీలకి ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. మా పార్టీ అభ్యర్థులను బెదిరించడం, భయపెట్టడం, దాడులు చేయడం వంటివి చేసిందని ఇదే కాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసే విధంగా అనేక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను, దుర్మార్గాలను మొత్తం రాష్ట్రం గమనించిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు స్థానిక మంత్రి వివేక్



దురాగతాలు, అధికార యంత్రాంగం పూర్తిగా అరాచకంగా ప్రవర్తించి ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేశారని ధ్వజమెత్తారు. కేవలం అక్కడే కాకుండా అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా రంగారెడ్డిలోని ఇబ్రహీంపట్నం వంటి చోట్ల కూడా ఇదే రకమైన అరాచకాన్ని కాంగ్రెస్ పార్టీ చేసిందని అయితే క్యాతన్‌పల్లిలో ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మా 14 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి లొంగకుండా నిలబడితే, మా పార్టీ మహిళా కౌన్సిలర్ల మీద కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించి దాడికి దిగినా అక్కడ ఉన్న మంత్రి గానీ, ఎంపీ గానీ నవ్వుకుంటూ చూశారే తప్ప, నిలువరించే ప్రయత్నం చేయలేదని పేర్కొన్నారు. ఇంత దిగజారుడు రాజకీయం బహుశా దేశ



చరిత్రలో ఎక్కడ కూడా జరిగి ఉండదని విమర్శించారు. మరోవైపు జనగామలో కూడా దళిత మహిళా కౌన్సిలర్ ను చేయి పట్టి అసభ్యంగా ప్రవర్తించారని, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అరాచకాలను అధికారుల అక్రమాలను ప్రశ్నిస్తే మా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో పాటు మూల రాజిరెడ్డిని, ఇంకొంత మంది పార్టీ నేతలను అరెస్ట్ చేసి జైలుకు పంపించారని చెప్పారు. అరాచకాలను అడ్డుకున్నందుకే మా పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, మరి సొంత పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కానీ, బీజేపీ ఎంపీ అరవింద్ కానీ అడ్డగోలుగా పోలీసులను బూతులు తిట్టినప్పటికీ వారిపై ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సైతం పెద్ద పెద్ద సినిమా డైలాగులు కొట్టారని రెడ్ బుక్ ఉండదు, పింక్ బుక్ ఉండదు, కాకి బుక్ ఉంటుంది అని చెప్పారని మరి ఈరోజు కాకి బుక్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. డీజీపీ గానీ, రేవంత్ రెడ్డి గానీ అధికారం ఎవడికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. రానున్న రెండు సంవత్సరాల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని.. కచ్చితంగా మీ అరాచకాలకు అప్పుడు తగిన శిక్షను అనుభవిస్తారని స్పష్టం చేశారు. ఎలక్షన్ కమిషన్ కూడా ప్రజాస్వామికంగా, రాజ్యాంగబద్ధంగా పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని కేటీఆర్ అన్నారు. వెంటనే క్యాతన్‌పల్లి, ఇబ్రహీంపట్నం, ఖానాపూర్‌లో ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకతగా నిర్వహించాలని, సీసీ కెమెరాల మధ్య సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు జరగనివ్వలని తెలిపారు. సుమన్ తో పాటు పార్టీ నాయకుల బెయిల్ కోసం న్యాయ స్థానాలను పార్టీ లీగల్ వింగ్ అప్రోచ్ అయిందని తెలిపారు. మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని తప్పకుండా న్యాయం గెలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే లు అనిల్ జాదవ్, ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్, సంజయ్ కల్వకుంట్ల, కె.పి. వివేకానంద గౌడ్, మాజీ ఎమ్మెల్యే లు గ్యాదరి కిషోర్, గొంగిడి సునీత, జీవన్ రెడ్డి, నాయకులు జాన్సన్ నాయక్, గెల్లు శ్రీనివాస్, మాజీ చైర్మన్ తుంగబలు సతీశ్, పల్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని కుదిపేసిన నాగర్‌కర్నూల్ పసిపాప హత్య

**- కులవివక్ష దాడిలో రెండు నెలల శిశువు మృతి నిందితులకు ఉరి శిక్ష డిమాండ్**

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న రెండు నెలల పసిపాప హత్య రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు రగిలిస్తోంది. ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా బీసీ రజక కుటుంబం దర్శనార్థం ఆలయంలోకి ప్రవేశించడమే కారణంగా కులవివక్షతో దాడి జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై ఎమ్మార్పీఎస్ తీవ్రంగా స్పందించింది. వరంగల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నమ్మిండ్ల క్లైమెంట్ మాట్లాడుతూ, “రెండు నెలల పసిపాపను కాళ్లతో తొక్కి చంపడం మానవత్వానికే మచ్చ. ఇలాంటి నరరూప రాక్షసులను వెంటనే అరెస్టు చేసి ఉరి శిక్ష విధించాలి”

# ఉద్యమ నాయకురాలు జె ఈశ్వరి బాయి

**- ఇస్మాలప్ప అడ్వకేట్, మాల మహా నాడు రాష్ట్ర కార్యదర్శి**

బ్యూరో తెలంగాణాకు చెందిన అగ్రగణ్య దళిత, మహిళా నాయకురాలు, మాజీ శాసనసభ్యురాలు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు. కుల వివక్షకు, బానిసత్వానికి వ్యతిరేకంగా, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె దశాబ్దాల పాటు చేసిన పోరాటం, ముఖ్యంగా అసెంబ్లీలో ఆమె గొంతు ఎలుగెత్తిన తీరు ఆమెను ‘గొప్ప నాయకురాలు అని ప్రముఖ న్యాయ వాది, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి అన్నారు. సోమవారం రంజోల్ గురుకుల బాలికల పాఠశాల లో ఈశ్వరి బాయి వర్ధంతి ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్మాలప్ప మాట్లాడుతు...తరతరాలుగా బానిసత్వంలో, వెట్టిచాకిరిలో మగ్గుతూ బాధలనుభవిస్తున్న బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షించి ఉద్యమాలలో పాల్గొన్నారని,బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కృషి చేసిందన్నారు. రెడ్ క్రాస్ సొసైరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అధ్యక్షురాలిగా, తొలిదశ తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడిన తెలంగాణ పోరాట సమితి ఉపాధ్యక్షులుగా పనిచేసి జైలు శిక్షననుభవించిన మహామహిళ అని ఆమె సేవలను కొనియాడారు. ఈమె 1918 డిసెంబర్ 1వ తేదీన నాటి నిజాం సంస్థానం (నేటి తెలంగాణ రాష్ట్రంలోని) సికింద్రాబాద్ లోని చిలకలగూడలో జన్మించారు. బల్లెపు రాములమ్మ, బలరామస్వామిల




కుమార్తె ఈమె. బలరామస్వామి ‘నిజాం స్టేట్ రైల్వేశాఖ’లో పనిచేశారు. తను చేసేది చిరుద్యోగమైనా పిల్లలను కష్టపడి చదివించారు రామస్వామి. అప్పటికీ చదువుకునే బాలికలు తక్కువే. అయినప్పటకీ కుమార్తె ఈశ్వరీబాయిని విద్యావంతురాలిని చేశారాయన. యస్.పి.జీ. మిషనరీ పాఠశాలలో ప్రాథమిక విద్యను, కీస్ హైస్కూలులో మాధ్యమిక విద్యను అభ్యసించారు అనె విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు, శ్రీనివాస్,చెందు కుమార్, మహేందర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె. సృజన, షామా అంజూమ్, ఉపాధ్యాయులు సోనీ,ప్రసన్న లక్ష్మి, శ్రీదేవి, కె మంజుల, విద్యార్థుల పాల్గొన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149